
# ఉంగరం

ఆర్. ఎస్. వెంకటేశ్వరరావు

"ఇక్కడున్నాను. మిద్దె గదిలోకి వచ్చెయ్యి" అని గావు కేక పెట్టాడు గుర్నాథం. ఆ కేకని అందుకొని ఇంట్లో జొరబడ్డాను. గుర్నాథం ఇంట్లో నాకు మంచి చనువు ఉంది. ఇద్దరం బాల్య స్నేహితులం.

మిద్దె గదిలో అడుగు పెట్టాను కాని. గుర్నాథం కనిపించలేదు.

"ఇక్కడా" అన్నాడు మా వాడు అటకమీద నుంచి. దిగడానికి ప్రయత్నిస్తున్నాడు. తల మొత్తం బూజు. మొహంమీద మసి చారికలు. బట్టల నిండా దుమ్ము. నన్ను చూసి వాడి మొహం వికసించింది క్షణంపాటు. మరు క్షణంలో వికృ మొహం పెట్టి 'లేదు' అని ప్రకటించాడు.



ఇలాంటి అసందర్భపు ప్రకటనలు చాలా చేస్తాడు మా గుర్నాథం. 'ఏమి' టన్నాను. 'ఉంగరం' అన్నాడు.

"ఉంగర మేమిట్రా?"

"నా ఉంగరం పోయిందిరా, సింహం. ఇల్లంతా వెతుకుతున్నాం. నిన్న సాయంత్రం నాలుగ్గంటలకి వీధి గదిలో కూచున్నప్పు డుంది. తర వాత చూ స్తే లేదు. ఎక్కడ పోయిందో మరి" పైన కూచునే చెబుతున్నాడు.

"అట కెందు కెక్కినట్టు?" అని అడిగాను.

"ఇల్లంతా వెతకమందిరా మాఆవిడ. అటకకూడా ఇల్లేగా మరీ!" కిందకి చూస్తున్నాడే కాని, దిగటం లేదు.

"ముందు అటక దిగు" అన్నాను. 'ఎలాగ?' అని మొహం వేల వేశాడు.

"ఎలా ఎక్కావు మరి?" అన్నాను.

"ఎలా ఎక్కానో ఎవడికి తెలుసు? వెనకనించి మా ఆవిడ సాధిస్తుంటే ఎలాగో ఎక్కిపోయాను" అన్నాడు.

వాడు అటక దిగడంలో సాయం చే సి "ఎలా పోయింది ఉంగరం? అసలు ఎక్కడ పెట్టావు?" అని అడిగాను.

దానికి సమాధానం పక్క గదిలోంచి వచ్చింది. "అసలు తనకి ఒక ఉంగరం అంటూ ఉండేదేమో కనుక్కోండి ముందు." వాళ్ళావిడ అంది. మా బుద్ధావతారంతో ప్రాణం వి సిగిపోయి ఉండాలి.

"ఉంగరం లేకపోతే వే లెలా వాచిందీ?" అన్నాడు గుర్నాథం ఎడం చేతి ఉంగరం వేలు చూచుకుంటూ- అని గొంతు తగ్గించి "అసలు మాఆవిడ మూ లానే పోయిందిరా ఉంగరం. నీకు తెలుసు గదా- నాకు ఉంగరం కొత్త. పైగా బిగుతయింది ఇది. వదులు చేద్దామనీను, చెయ్యి సరిగా ఊరుకోకాను దాన్ని అటూ ఇటూ తిప్పాను ఈమధ్య. వేలు వాచిపోయింది. నిన్న సాయంత్రం మా ఆవిణ్ణి పిలిచి 'బీరువాలో దాచవే' అన్నాను. 'దాచాలా? ఇప్పుడు కాదు- ఆ గదిలో పేరంటాళ్ళు ఉన్నారు' అని వెళ్ళిపోయింది. ఈ ఉంగరం కాస్తా పోయింది" అన్నాడు.

"ఆ కా సేపూ నువ్వు జాగర్త చెయ్యకపోయావా?" అన్నాను నేను.

"వేలు నొప్పని బల్లమీద పెట్టాన్రా. ఎక్కడ దాద్దామాఅనుకుంటుంటే శనిగాడి లాగ మాఆవిడ వాళ్ళ మేనమామ లేడూ- వాడు పిలిచాడు. అలా వెళ్ళొచ్చాను. ఉంగరం లేదు. అసలు అది నేనే ఎక్కడో దాచినట్టు అనుమానం వస్తోందిరా" అని చెప్పాడు. ఈలోగా వాళ్ళావిడ వచ్చింది మే మున్న గదిలోకి.

"నాకు భయపడి దాచా నంటున్నా రండి,అన్నయ్యగారూ.అంతా ఒట్టిదే" అని పప్పుల డబ్బా ఒకటి తీసుకుని వెళ్ళిపోయింది. పోతూ పోతూ "అసలు నిన్న చేగోడీలతోబాటు తినేశారేమో కూడాను. అదీగాక వేలి నించే ఎవడో ఊడ లాక్కున్నా ఈయనకి తెలీదు" అంది.

ఆ మాట అందంటే ఆవిడ తప్పేం లేదు. వీడు అలాంటివాడే. ఒకసారి అర బస్తా బియ్యం మూ ట- వీళ్ళదే- అరుగు మీద ఉందిట. ఎవడో పుల్లయ్య వచ్చి నెత్తిన తుండుగుడ్డ చుట్టుకుని "ఓ చెయ్యి ఎయ్యండి" అన్నాట్ట వీడితో. వీడు సాయం పట్టి నెత్తి కెత్తి పంపేశాడు. తరవాత పెద్ద గొడవై పోయింది ఇంట్లో. "మామూ టే అని నా కేం తెలుసూ" అన్నాడు మా వాడు.

పోయిన ఉంగరం కా సెత్తు ఉంటుందిట. వాళ్ళ మామగారు పండక్కి పెట్టారుట. ఎక్కడ పెట్టాడో వీడికి సరిగా గుర్తు లేదు. ఎవరు తీశారో తెలియదు. అది పోయిన మూ లాన వీడికి మనశ్శాంతి లేకుండా పోయింది. ముందస్తుగా వాళ్ళావిడ మనశ్శాంతి పోయి బెంగ పెట్టుకుందిట. వీడికి బెంగ పెట్టుకోవడం చేతకాలేదు. పోతే పోయింది లే అని ప్రకటించడానికి ధైర్యం చాల్లేదు."అయినా కాకపోయినా ఉంగరం పోతే ఇంత బాధెందుకో అర్థం కాదురా" అన్నాడు.

ఇదంతా చెబుతూ బీరువా వెనకాల చేరాడు ఒకసారి. మరోసారి ధాన్యం బుట్ట వెనకాల దూరాడు. వెతుకుతూనే ఉన్నాడు.

"లేదు" అని మళ్ళీ ప్రకటించి నన్ను తీసుకుని వీథి గదిలోకి వచ్చాడు.

"నీ కెవరి మీదన్నా అనుమానం ఉందా?" అన్నాను.

"ఎవరు తీశారో తెలియందే" అన్నాడు. వాడి బుర్ర అంతే.

"సరే. ఉంగరం పోయినప్పుడు ఎవరెవ రున్నారు ఇంట్లో?"

"చాలామంది ఉండాల్రా, సింహం" అన్నాడు. ముందు తన పేరూ, వాళ్ళావిడ పేరూ చెప్పాడు. వాళ్ళింట్లో చుట్టా లున్నారుట. వాళ్ళావిడ మేనమామగారి కుటుంబం ముగ్గురుట. పని మనిషి ఉందిట. శ్రావణ సుక్కురారం నోమని పేరంటం పిలిచారుట. ఊళ్ళో స్త్రీ జనాభాలో సగం మంది తమ ఇంట్లోనే ఉన్నా రన్నాడు. పైగా సోడాల కుర్రా డొకడు వచ్చాట్ట. ఎవరికో కడుపులో పోట్లని పిలి స్తేనూ వచ్చి పేరంటాళ్ళందరికీ సోడా లిచ్చి ఆర్రూపాయలు ఎగరేసుకు పోయాట్ట. "అందరికీ ఇవ్వద్దురా" అని ఎలా చెప్పాలో మా వాడికి తెలీలేదుట. "ఆంధ్రా స్పోడా అండీ" అంటూ ఇచ్చేశాట్ట ఆ కుర్రాడు గుర్నాథానికి కూడాను.

ఇంతకీ ఉంగరం తీ సే ఛాన్సు పేటలో సగం మందికి ఉందని తేల్చాడు.

"ఎవర్నని అనుమానిస్తాం? ఎవర్నీ అడగకూడదుట కదా! అందుచేత ఇల్లంతా వెతికాం" అన్నాడు. "ఇంకో పని కూడా చేశాన్రా" అని ఉత్సాహంగా అందుకున్నాడు మళ్ళీను.

"ఒక చిలకజోస్యుణ్ణి పిలిచాన్రా. చిలకా, పంజరం ఉంటాయి- వాడు- చిలక చేత బొమ్మ తీయించాడు. ఆ బొమ్మ చూ సి కళ్ళు మూ సుకున్నాడు. ఆనక తెరిచాళ్ళే. తెరిచి ఈ ఇంటికి అదేదో గ్రహం పట్టిందన్నాడు. నేను హడిలిపోయాను. అంత పెద్ద గ్రహమే! ఆ గ్రహాన్ని వదిలించాలని చెప్పాడురా వాడు. అందుకు పూజాలూ అవీ చేయాలిట. చాలా ఖర్చవుతుందన్నాడు. అంతదాకా రక్షణకి ఈ తాయెత్తు కట్టాడ్రా. పది రూపాయలిచ్చాను" అన్నాడు ఒక తాయెత్తు చూపి.

ఆ జోస్యుడు "ఉంగరం పోయినందుకు విచారించద్దు. బీరువాలూ, గుండిగలూ, ఇంకా బరువైనవీ, విలువైనవీ పోనందుకు సంతోషించండీ" అన్నాట్ట.

మా వాడు సంతోషిస్తూంటే వాళ్ళావిడ నెత్తీ నోరూ బాదుకొని, ఇలాంటి జోస్యాలు నమ్మద్దని చెప్పిందట.

"చిలక ముచ్చటగా ఉందిలే" అన్నాడు. ఈలోగా ఇంట్లో ఒక చర్చ జరిగినట్టుంది ఉంగరం గురించి. అదేదో ఊర్లో ఉన్న అంజనం అన్నప్పని తీసుకు రావడం మంచిదని తేల్చి మాతో చెప్పారు.

అక్కడికి మాగుర్నాథం నన్నుకూడా రమ్మన్నాడు. బయల్దేరాం. సందు మొగలో కిళ్ళీ బడ్డీ దగ్గర కొచ్చేసరికి వీడికి ఏం ఆలోచన వచ్చిందో మరి, అకస్మాత్తుగా ఆగిపోయాడు.


ఆ కిళ్ళీ బడ్డీ వాడి దగ్గర కెళ్ళి "నా ఉంగరం ఏదీ?" అన్నాడు.

(అడగడం అంటూ వ స్తే అలాగే అడగాలిట. 'నువ్వు తీశావా' అంటే లేదనేస్తారుట. ఆ తరవాత చెప్పాడు నాకు.)

"ఉంగరం ఏంటండి?" అన్నాడు బడ్డీవాడు.

"నిన్న మా ఇంట్లోంచి తెచ్చింది."

"ఏం మాటాడతన్నారు మీరు?" అన్నాడు వాడు కళ్ళెర్ర చే సి. నాకు భయం పట్టుకుంది, మా వాడి అర్థం లేని వాగుడికి వాడు పట్టుకుని తంతాడేమో నని. తలుచుకుంటే మావాణ్ణి వరసా



గ్గా ఆరు సార్లు చిత్తు కింద తన్నగలడు వాడు. అలా ఉన్నాడు. కానీ, తన్నలేదు.

మావాడు పిల్లయి పోయాడు. "అది కాదయ్యా- మీ సోడాల కుర్రాడు నిన్న మా ఇంటికి సోడాలు తెచ్చాడు. వాడు నా ఉంగరం తెచ్చి నీ కిచ్చాడేమో అని" అన్నాడు.

"మా కొట్లో సోడా లెప్పుడయినా అమ్మేవా? కళ్ళొట్టుకు సూడండి" అన్నాడు కిళ్ళీ బడ్డీవాడు. నేను కలగజేసుకుని ఏదో చెబుదా మనుకున్నాను. ఇంతలో పక్కనే నిలబడి బీడీ కాలుస్తున్న ఆసామీ ఒకడు ఫకాల్న నవ్వి "మీ రుట్టి చెవలాయి గోరండి" అన్నాడు మాబాణ్ణి.

నాకు బాధే "సింది. చెట్టంత మనిషిని చెవల యి అంటాడా? ఎంత చెవలాయి అయితే మటుకు? నాలుగు దులిపే స్తే బాగుండును.

మావాడు నోరు విప్పాడు."ఏమన్నావ్?" అన్నాడు. ఆ మాటల్లో గద్దింపు లేదు. ఊరికే ఎంక్వయిరీ కోసం అడిగినట్టుంది.

ఆ బీడీవాడు నిబ్బరంగా "మీ రుట్టి చెవలాయి గోరండి" అన్నాడు మళ్ళీను.

ఒక్క క్షణం ఆలోచించి మాబాడు "రైరో" అనే "సి ముందుకు కదిలాడు. రోడ్డెక్కాం.

కొంచెం దూరం పోయాక ఉన్నట్టుండి "ఆ కిళ్ళీ బడ్డీ వాడు నన్నెందుకు తన్నలేదో తెలుసా?" అని అడిగాడు. వెంటనే సమాధానం కూడా వాడే చెప్పాడు. "నన్ను చూ "సి పిచ్చి వెధవని అనుమానవడ్డాడు" అన్నాడు తన్నులు తప్పించుకున్న గర్వంతో.

×× ×× ××

బ "స్స్టాండు సమీపంలో ఒక సోడా బండి కుర్రాడు కనిపించాడు. మా గుర్నాథానికి వాణ్ణి చూ స్తే అరికాలి మంట నెత్తి కెక్కినట్టుంది. "వీడి మూ లానే బీడీ వెధవ నవ్వాడు కదా" అని కావచ్చు, "దొరికాడురా వెధవ" అని ఒక వరుగు తీశాడు.

ఇక్కడేం గొడవలో పడతాడో అని భయపడ్డాను నేను. "వీడూ, నిన్నొచ్చిన వాడూ ఒకడో, కాడో చూడరా ముందు" అని హెచ్చరిస్తూ చురుగ్గా అడుగేశాను సోడా బండి వైపు.

మా గుర్నాథం వాడికి ఎదురుగా నిలబడ్డాడు. ఏం మాట్లాడాలో తెలియక ఒక్క క్షణం గుడ్లు మిటకరించాడు. తరవాత "నువ్వేనా వాడివి?" అని అరిచాడు.

"నే నెవణ్ణండీ?" అన్నాడు సోడాబండి కుర్రాడు. ప్రశ్న బావోలేదనుకుని-

"ఆ డెవడండి?" అన్నాడు మళ్ళీను.

"నిన్న పేరంటం జరిగిన రామాలయం వీధి ఇంట్లో సోడా లమ్మింది నువ్వే కదూ?" అన్నాడు గుర్నాథం.

"ఆయణ" అన్నాడు కుర్రాడు.

"ఉంగరం తీశావా? ఇలా ఇచ్చెయ్యి" అని గొడవ పెట్టేశాడు మా వాడు.

కుర్రాడు ఏడ్చేశాడు. తన కేమీ తెలియదనీ, అదీకాక తను దొంగ కాదనీ, పైపెచ్చు బల్లమీద ఉంగరం చూశాట్ట కానీ, తనకి వదులవుతుందని ముట్టుకోకుండా వచ్చేశాననీ చెప్పాడు. మాగుర్నాథానికి చివరి పాయింటు నచ్చినట్టుంది. కుర్రాణ్ణి వదిలేశాడు కాని, వాడు వీణ్ణి వదల్లేదు.

"నిన్న అద్దు రూపాయి సోడా లెక్కువ తాగేశారండి. నాకు లెక్క తేలలేదు" అని మళ్ళీ ఏడ్చేశాడు. అర్ధ రూపాయి క్షవరం.

×× ×× ××

మేము వెళ్ళిన పని కాలేదు. అంజనం అన్నవ్వ ఇల్లు అడిగితే ఒకాయన అన్నవ్వ ఊళ్ళో లేదని చెప్పాడు. అసలు ఏ ఊళ్ళోనూ ఉండదని కూడా చెప్పాడు. చావు కబురు చల్లగా చెప్పటం అంటే ఇదే అని గ్రహించా న్నేను.

×× ×× ××

ఆ రోజు మధ్యాహ్నం మూ డింటికి తీరిగ్గా గుర్నాథం గారింటికి వెళ్ళాను మళ్ళీ. నన్ను చూడగానే వాడి మొహం ఇంతైంది ఆనందంతో. ఏదో విశేషం ఉందన్న మాట. అదేమిటో అడుగుదా మనుకుంటూ ఉండగానే వాడే చెప్పేశాడు.

"ఉంగరం దొరికింది రోయ్" అన్నాడు. "నిజం" అనికూడా అన్నాడు.

"ఏదీ? ఎక్కడా? చూడనీ" అన్నాను కుర్చీలో కూర్చుంటూ. ఉంగరం వాడి చేతికి లేదు. పైగా వాడు తేవడానికి కదల్లేదు.

"ఏదిరా?" అన్నాను. "రాంబాయమ్మగారింట్లో ఉంది" అన్నాడు.

"ఆవిడ కెందు కిచ్చావు?"

కంగారు పడిపోయాడు. "నే నివ్వడ మేమిటీ నీ మొహం! గట్టిగా అన్నావు కాదు.ఆవిడ కిచ్చి పోయిందన్నానని మాఆవిడ చంపేసును" అన్నాడు.

"అది కాదురా! ఉంగరం వాళ్ళింటి దగ్గ రెందుకుంది?" అని అడిగాను.

"ఆవిడే పట్టుకు పోయింది. అందుకే నీ కోసం చూస్తున్నాను" అన్నాడు నేనే రాంబాయమ్మ నైనట్టు.

"సరిగ్గా చెప్పి ఏడువ్. ఆవిడే తీ "సిందని నీ కెవరు చెప్పారు?"

"పిచ్చి ప్రశ్న వెయ్యక చెప్పింది విను. నువ్వు పిచ్చివాడి వేషంలో రాంబాయమ్మ గారింటికి వెళ్ళు. కా సేపు చెత్త కాగితాలూ అవీ ఏరుకో. వాళ్ళింటి ముందు బోలెడుంటాయి. మొన్న చూశాను. ఎవరూ చూడని టైమ్‌లో గుడి సెలోకి దూరిపో. ఉంగరం తెచ్చెయ్యి. నేనే వెళ్దును కాని, నాకు ఏక్షనంత బాగా రాదు" అన్నాడు ఏకధాటితో. అని "నీ కోసం... పిచ్చి వేషానికి చొక్కాకూడా రెడీ చేశాన్రా" అన్నాడు. ఈ మాట అంటుంటే ఆనందంతో వాడి గొంతు వణకింది.

లోపల్నించి "ఒక్కసారి లా రండి" అని వాళ్ళావిడ పిలిచింది. వీడు వెళ్ళాడు. కిటికీలోంచి ఇద్దరూ కనిపిస్తున్నారు. ఆవిడ చేతిలో పేలికలు పేలికలైన చొక్కా ఉంది. "ఇదేం పనండీ" అంది.

"అదో అయిడియాలే. తరవాత చెబుతా" అన్నాడు వీడు, హడావిడిగా.

"ఏమిటీ తరవాత చెప్పేది నా మొహం" అందావిడ ఏడుపు మొహంతో.

"మా "సంహం లేదూ- వాణ్ణి రాంబాయమ్మగారింటికి పిచ్చివాడి వేషంలో పంపాలే. ఉంగరం కోసమన్న మాట. ఆ వేషానికి చిరిగిన చొక్కా వద్దూ?" అన్నాడు. ఆవిడ మొహం చూ స్తే జాలే "సింది. "నా ఖర్మ. అసలు మీకు కత్తెర ఎవరిచ్చారండీ? చొక్కా చింపి పెట్టారు" అంది.

"కత్తె రెందుకే? మాఛి బ్లేడొకటి పుచ్చుకో- నీ చిత్తం వచ్చినట్టు చింపుకోవచ్చు బట్టలన్నీను" అన్నాడు. అనే "సి ఇవతల కొచ్చి "చొక్కా విప్పెయ్యి" అన్నాడు నాతో.

"రాంబాయమ్మ గారింట్లో ఉంగరం ఉందని ఎవరు చెప్పార్రా?" అని నిలదీశాను. ఈ పిచ్చి-వేషం విపత్తు ఎలాగో తప్పించుకోవాలి కదా!


"నాకే తట్టింది. ఊహించాను. ఏమీ సందేహం లేదు. ఆవిడది దొంగ కోళ్ళు కొట్టే మొహంట. మా ఆవిడ బోల్డు సార్లంది" అన్నాడు.

"అవునూ, పోయింది కోడి కాదు- ఉంగరం కదురా?" అన్నాను వెంటనే. ఒక్క క్షణం ఆలోచించి "రైరో" అని నన్నొదిలేశాడు గుర్నాథం.

×× ×× ××

సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో గుర్నాథానికి ట్యూషన్ జరుగుతోంది. వాళ్ళావిడ వాడికి ఏదో బోధిస్తోంది. నన్ను చూడగానే "ఏమండీ, అన్నయ్యగారూ! మీరేనా చెప్పండి- ఈయన నా మాట వినిపించుకోరు" అంది.అరుగుమీద చతికిల బడుతూ "ఏమిట్రా సంగతి?" అన్నాను.

"రెండు గంటల నించీ మొత్తుకుంటున్నాను పోలీసు రిపోర్టు ఇవ్వండీ అని పోయింది బంగారమా? మరోటా?" అంది గుర్నాథం భార్య.




శ్రీకాకుళం

"బంగారమయితే మటుకు పోయింది ఉంగర మేఁగా" అన్నాడు వాడు.

దానితో ఆవిడ ఛర్రున లేచింది. కాసెత్తు ఉంగరం. కొత్తది. పైగా తన వాళ్ళిచ్చింది. తీసి పారేస్తే ఊరుకుంటుందా? మావాడికి ఏం పెట్టినా తృప్తి లేదంది. డబ్బు విలువ తెలీదంది. ఇంకా ఏదేదో అంది. వీడు బిక్క చచ్చిపోయాడు.

అనాల్సిన వన్నీ అయ్యాక "మీరైనా దగ్గరుండి ఇప్పించండి రిపోర్టు" అంది. అని లోపలి కెళ్ళింది- మేనమామకు పిలిచినట్టున్నాడు.

"ఏంరా? మరి రిపోర్టెందు కివ్వలేదు?" అన్నాను. మావాడు నా దగ్గర ఏదీ దాచడు. మొత్తం చెప్పేశాడు. మధ్యాహ్నం నేను వెళ్ళిన దగ్గర్నుంచీ చెబుతూనే ఉందిట రిపోర్టివ్వమని. కొంపలు దోచి నప్పుడు ఇస్తారు గాని,ఉంగరం పోయినప్పుడు పోలీసు రిపోర్టు ఇస్తారో,ఇవ్వరో అని అనుమానం వచ్చిందిట. ఆ మాట పైకంటే ఏం కొంప మునుగు తుందో అని లోలోపలే ఆలోచించుకున్నాట్ట. కానీ, ఆవిడ నస పెట్టి చంపేసి, ఆలోచన తేలకుండా నే రిపోర్టు మొదలు పెట్టించిందట.

"అవున్రా. చొక్కా బొత్తా లేవీ?" అన్నాను. మొన్న కుట్టించుకున్న కొత్త చొక్కా. ఒక్క బొత్తాం లేదు. అందుకే ఆశ్చర్యం వేసి వాడి మాటకి అడ్డొచ్చి అడిగాను.

"తినేశాను" అన్నాడు. అని "నోటితో పీకేశా నన్న మాట" అని వివరణ ఇచ్చాడు.

"ఎందుకూ?" అన్నాను ఆశ్చర్యపోయి. వాడి మాస్టర్ ప్లాన్లలో ఒకటి కాబోలు.

"హుఁ... అదే చెబుతుంటే అడ్డొచ్చావు" అని మళ్ళీ మొదలేశాడు కథ. కాగితం, కలం పుచ్చుకు న్నాట్ట కానీ, ఏం రాయాలో తెలీలేదట. అసలు ఎస్సైని ఏమని సంబోధించాలో తోచలేదుట. ఎప్పుడూ ఏ రిపోర్టూ రాయలేదు... రాసింది చూడలేదు అన్నాడు. ఒక అరగంట అయ్యాక ఇది పని కాదని వాళ్ళావిడ ఇంట్లోకి వెళ్ళగా చూసి బొత్తాలు పటపటా పీకేశాట్ట.

"ఎందుకూ?" అని అన్నాను మళ్ళీను.

"బొత్తాలు లేకపోతే బయటికి వెళ్ళక్కర్లేదుగా. మిగతా చొక్కాలు ఇస్త్రీ చేసి లేవు" అన్నాడు. "ఎలా ఉంది అయిడియా?" అనడిగాడు.

వాడిమీద జాలేసింది నాకు. "మీ ఆవి డేమంది?" అన్నాను.

"అది నాకన్నా తెలివయిందిరా ఎలాగైనాను. పిన్నీసులు పెట్టుకుని వెళ్ళమంది" అని గుప్పిట్లో ఉన్న అర డజను పిన్నీసులు చూపించాడు.

ఈలోగా వాళ్ళావిడ వచ్చింది. ఇద్దరూ కలిసి నా చేత రిపోర్టు రాయించారు. ఇంక పోలీసు స్టేషనుకి వెళ్ళాలి. సరిగ్గా ఆ టైమ్‌లో చుట్టాలూ లొచ్చారనీ, అర్జెంటుగా రమ్మనీ కబురొచ్చింది నాకు.

పాపం, గుర్నాథం! వాడి ఖర్మానికి వాణ్ణి వదిలి కదిలాను నేను.

×× ×× ××

వచ్చిన చుట్టం ఒకడే. కాసేపు మాటాడి, రాత్రి రైలుకి వెడతానంటే సెకండ్ షో సినిమా చూపించి రైలెక్కించాను. ఇంటికి వస్తుంటే దారిలో పార్కు దగ్గర "ఒరేయ్- సింహం" అన్నా రెవరో. ఎవరో ఏమిటి మాగుర్నాథమే! సిమ్మెంటు బెంచీ మీంచి లేచి నాకేసి వస్తున్నాడు.

నాకు ఆశ్చర్యం వేసింది.

"ఇదేవిఁట్రా? ఇప్పుడు టైమెంతో తెలుసా? ఒంటి గంట" అన్నాను.

"మరే" అన్నాడు.

"ఇక్కడెందు కున్నట్టు?"

"ఈ రాత్రికి ఎక్కడో అక్కడ కాలం గడపాలి కదా!" అన్నాడు బైరాగి మొహం పెట్టి.

'అస లిక్కడెందుకున్నావు?' అందా మనుకు న్నవాణ్ణి "ఈ రాత్రికా? అంటే రేపు?" అన్నాను.

"పేపరు చూళ్ళేదా? రేపు మనూరికి వైరాగ్యా నందస్వామి వస్తున్నారు."

"అయితే?"

"ఈ రాత్రి ఇలా గడిపేశా ననుకో. రేపు ఆయన మఠంలో చేరిపోవచ్చు" అన్నాడు ఉత్సాహంగా.

"ఇంటికి రావా?"

"నేను సన్యా సుల్లో కలిసిపోతున్నాను గదా" అన్నాడు బిక్కమొహం పెట్టి. వేరే కలవడం ఎందుకులే అన్నాను గాని, వాడి కర్థం అయినట్టు లేదు.

"మాఆవిడ ఉంగరం కోసం సాధించేస్తోందిరా. ఆ సాధింపు నేను పడలేను" అని భోరున ఏడ్చా డు. "నిన్ను పంపిందా వెతకమని?" అనడిగాడు.

నేను సినిమా విషయం, చుట్టం సంగతి చెప్పాను.

కళ్ళు తుడుచుకుని "సినిమాబాగుందా? రేపు చూడాలిరా వీలుంటే" అన్నాడు. అప్పుడు హఠా త్తుగా రిపోర్టు సంగతి గుర్తొచ్చి "స్టేషను కెళ్ళా వా?" అన్నాను. లేదన్నాడు. జన్మలో పోననికూడా చెప్పాడు. కారణం అడిగితే ఒక కథ విప్పాడు.

"మొన్న సర్వేసర్రావూ, నేనూ వాడి మోపెడ్ మీద రైల్వే స్టేషన్‌కి బయలు దేరాంరా పనుండి. నేను డ్రైవ్ చేస్తున్నాను. దార్లో ఎస్సై ఎదురయ్యా డు. నాకు భయం వేసింది. నాకు డ్రైవింగ్ లైసెన్సు లేదు. అది ఉండాలట గదా! ఆపి తంతాడేమో అని గుండె దడదడ లాడింది. 150 మైళ్ళ స్పీడులో వచ్చేశా నింటికి" అన్నాడు.

"మోపెడ్ 150 మైళ్ళ స్పీడులో వచ్చిందా" అన్నాను నవ్వి. ఆ స్పీడులో వచ్చింది మోపెడ్ కాదుట. వీడుట. బండి సర్వేసర్రావు కిచ్చి గాల్లో తుపాకీ గుండులా దూసుకు పోయాట్ట.

స్టేషనుకి పోనుగాక పోనన్నాడు. వీడు దొరికితే ఎస్సై లాకప్‌లో వేసేస్తాట్ట.

"ఉంగరం పోయినా?" అనడిగాను.

"ఉంగరం ఎలాగా పోయిందిగా" అన్నాడు.

ఇంటికి రమ్మన్నాను. రానని మొండి కేశాడు. చాలా సేపు నిలబడి ధైర్యం చెప్పి ఇంటికి బయల్దేర దీశాను. చురుగ్గా అడుగులు వేసి చావడే!

"వెధవది ఒక్క ఉంగరం పోతే ఇంత భయం ఏవిఁట్రా?" అన్నాను చిరాగ్గా.

"అబ్బే! ఉంగరం పారేసినందుకు కాదు. ఆ నస అలవాటయిపోయింది అనుకో. స్టేషనుకి పోనందుకు తిడతార్రా. ఇది సెపరేటు విషయం కదా" అన్నాడు.

ఎలాగో ఇంటికి లాక్కెళ్ళాను.

మెట్లెక్కుతూ కాలు జారి ముందుకు తూలాడు. అరుగు కొస డొక్కలో గుచ్చుకున్నట్లుంది. "అబ్బా" అని అరిచాడు బాధతో, అదురుతో. వెంటనే "యురేకా" అని మరో పిచ్చి కేక వేశాడు ఆనందంతో.

వాళ్ళావిడా వాళ్ళూ కంగారుగా వచ్చేశారు బయటికి. లైట్లు వెలిగాయి.

"నేను చెబితే నమ్మార్రా మీరు? జాగర్తగా దాచాను మొర్రో అంటేను? ఈ సీక్రెటు పాకెట్లో ఉంది ఉంగరం" అంటూ పాంటుకి లోపల వేపు ఉన్న జేబులోంచి పొట్లం కట్టి పెట్టిన ఉంగరం బయటికి తీశాడు. అది గుచ్చుకుంటే తెలిసిందట. ★

డుంబు — బుజ్జాయి

